


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 267 | 21ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

## మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు- విస్తృత ఏర్పాట్లు



1నుండి 19 వరకూ ఇంటర్ ప్రధమ,3నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు

మార్చి 3 నుండి 15 వరకూ ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షలు

ఉ.9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు పరీక్షలు

పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు

ఫిర్యాదులు స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531

జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలి

పరీక్షల ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ విజాయనంద్

2

అమరావతి,

### ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి హాజరైన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం

## ఆమెతో పాటు పలువురు మంత్రులుగా ప్రమాణం



2

## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై ఛైర్మన్ వేటు

## ౯ నెలలుగా ఒక్క రూపాయి కూడా ఆదాయం రాలేదన్న జీవీ రెడ్డి

జీఎస్టీ అధికారులు రూ.377 కోట్లు ఫైన్ విధించిన విషయం తనకు చెప్పలేదని వెల్లడి

అధికారులు సహకరించడంలేదని ఆరోపణ



అమరావతి

కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు

2

## చంద్రబాబు, పవన్ లతో ప్రత్యేకంగా సమావేశమైన మోదీ

ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం

సమావేశానికి హాజరైన మోదీ, అమిత్ షా

ఏపీకి కేంద్రం అన్ని విధాలా అండగా ఉంటుందన్న మోదీ



ఢిల్లీ

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన తర్వాత ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది.

2

## సీఎం ప్రమాణ స్వీకారంలో స్పెషల్ అట్రాక్షన్‌గా పవన్ కళ్యాణ్..

## జనసేనానితో ముచ్చటించిన మోదీ

ఢిల్లీ



దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు

2

## రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదు- ఈఆర్సీ ఛైర్మన్

రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌ను విడుదల చేసిన ఈఆర్సీ ఛైర్మన్

అమరావతి

2



## వంశీ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. కోర్టు ఏం చెప్పిందంటే



## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు

ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది

తెలంగాణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయనపై మూడు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్, బేగంబజార్

2



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి హాజరైన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం

ఢిల్లీ

ఈ ప్రమాణస్వీకారానికి హాజరైన చంద్రబాబు, పవన్ ను అప్యాయంగా పలకరించిన మోదీ

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. ఆమెతో పాటు పలువురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇక ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు ఏపీ నుంచి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ ను ప్రధాని మోదీ అప్యాయంగా పలకరించారు. ప్రత్యేకంగా పవన్ గురించి మాట్లాడుతూ నవ్వులు పూయించారు. కాగా, ఇటీవల వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కమలం పార్టీ బంపర్ మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాలను కైవసం చేసుకోవడం విశేషం. అటు ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది. దీంతో దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా పాతింది.

## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు

గడిచినా ఫైబర్ నెట్ కు పైసా ఆదాయం రాలేదని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థలో ఉన్నతాధికారులు సహకరించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఉన్నతాధికారులను తొలగిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఫైబర్ నెట్ బిజినెస్ హెడ్ గంధంచెట్టు సురేష్, ప్రొక్యూర్మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ భరద్వాజలకు ఉధ్వాసన పలికినట్లు తెలిపారు.

గత ప్రభుత్వ పెద్దలతో చేతులు కలిపి తొలగించిన ఉద్యోగులకూ జీతాలు చెల్లించారని జీవీ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ లో సంస్కరణలు ప్రతిపాదిస్తూ 400 మంది ఉద్యోగులను తొలగించాలని ఆదేశించినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఆదేశాలపై ఎండీ, ఈడీ సంతకాలు చేయలేదన్నారు. ఇటీవల జీఎస్టీ అధికారులు ఫైబర్ నెట్ కు రూ.377 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని తన దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.

ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేదని, సంస్థకు రూపాయి ఆదాయం రాలేదని తెలిపారు. ఎండీ దినేశ్ కుమార్ ఒక్క ఆపరేటర్ ను కూడా కలవడం లేదని, కనీసం సిబ్బందికి టార్గెట్లు కూడా పెట్టడంలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శలపాలు చేయడానికి గత ప్రభుత్వ పెద్దలతో కలిసి దినేశ్ కుమార్ కుట్ర పన్నినట్లు జీవీ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. తొలగించిన ఉద్యోగులకు చెల్లించిన జీతాల సొమ్మును దినేశ్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారుల నుంచి వసూలు చేయాలంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు, పవన్ లతో ప్రత్యేకంగా సమావేశమైన మోదీ

ఈ సమావేశానికి మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని మోదీ అడిగారు. అమరావతి పనుల స్థితిగతులను కూడా అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మోదీ భరోసా ఇచ్చారు. దీనికి చంద్రబాబు, పవన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్డీయే సమావేశం పూర్తైన తర్వాత జాతీయ మీడియాతో పవన్ మాట్లాడుతూ... ఆరోగ్యం బాగోలేకపోవడం వల్లే గత ఎన్డీయే సమావేశాలకు తాను హాజరుకాలేకపోయానని చెప్పారు. ఇప్పటికీ తాను వెన్నునొప్పితో బాధపడుతున్నానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని... అన్ని హామీలను నెరవేరుస్తామని చెప్పారు.

## వంశీ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు..

విజయవాడ,

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు సాక్షులను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కస్టడీ పిటిషన్‌పై ఎస్సీ, ఎస్టీ కోర్టులో గురువారం విచారణ జరిగింది. వాదనలు పూర్తి అవగా.. తీర్పును (శుక్రవారం) వెల్లడిస్తామని కోర్టు తెలిపింది. జైల్లో బెడ్, బయట నుంచి ఫుడ్ తెచ్చుకోడానికి అనుమతించాలన్న పిటిషన్‌పై కూడా రేపే తీర్పు చెబుతామని కోర్టు స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా ఈ పిటిషన్లపై ఎస్సీ, ఎస్టీ కోర్టులో వాదనలు జరుగగా... నేటితో వాదనలు ముగిశాయి. వాదనల్లో భాగంగా వంశీని ప్రత్యేక సెల్‌లో ఎందుకు ఉంచారని న్యాయమూర్తి ప్రశ్నించారు. జైలులో బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఉన్నారని వంశీ మాజీ ఎమ్మెల్యే కావటంతో భద్రత దృష్ట్యా ప్రత్యేక సెల్‌లో ఉంచామని జైలు సూపరింటెండెంట్ పాల్ తెలిపారు. టేలర్ బోన్ సమస్య వల్ల వంశీ మంచం మాదిరి ఎత్తున్న టేబుల్ ఏర్పాటు చేయాలని వంశీ న్యాయవాదులు కోరారు. ఈ పిటిషన్‌పై పీపీకి వాదనలు అవసరం లేదని నేరుగా జైలు సిబ్బంది, డాక్టర్‌తో మాట్లాడుతామని న్యాయమూర్తి చెప్పారు. ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు కస్టడీ అవసరమని ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించారు. వంశీకి ఈ కేసుకు ఎటువంటి సంబంధం లేదని అతని తరపు న్యాయవాదులు వాదించారు. పది రోజులకు పైగా జైల్లో ఉన్న వంశీని కస్టడీ ఇవ్వనవసరం లేదని వాదనలు వినిపించారు. వాదనలు ముగియగా.. తీర్పును రేపు వెలువరిస్తామని ఎస్సీ, ఎస్టీ కోర్టు తెలిపింది. మరోవైపు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మంచం ఏర్పాటు చేయాలని, అలాగే ఇంటి వద్ద నుంచి భోజనాన్ని తీసుకొచ్చేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్ వేశారు. దీనిపై కూడా వాదనలు జరిగాయి. ఈ పిటిషన్‌కు సంబంధించి జైలు సూపరింటెడెంట్‌తో పాటు విజయవాడ ప్రభుత్వాస్పత్రి వైద్యులు కూడా కోర్టుకు వచ్చి నివేదిక ఇవ్వాలని నిన్నటి విచారణలో కోర్టు ఆదేశించింది. దీంతో ఆ ఇద్దరు కూడా కోర్టుకు వచ్చారు. వంశీ ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించాల్సి ఉందని.. తమ వద్ద స్పష్టమైన నివేదిక లేదని న్యాయమూర్తికి విన్నవించారు. దీంతో వంశీని పరీక్షించి నివేదిక ఇవ్వాలని న్యాయమూర్తి చెప్పారు. ఈ పిటిషన్‌పై విచారణను రేపటికి వాయిదా వేసింది కోర్టు.

అలాగే వంశీ బెయిల్ పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు జరిగాయి. వంశీకి బెయిల్ ఇస్తే సాక్షాలను తారుమారు చేసే అవకాశం ఉందని ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించారు. అయితే వంశీ ఆరోగ్యపరిస్థితి దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని, రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారంటూ వంశీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై తీర్పును రేపటికి వాయిదా వేశారు. కస్టడీ పిటిషన్, బెయిల్ పిటిషన్, జైలులో సౌకర్యాలపై మొత్తం మూడు అంశాలపై రేపు ఎస్సీ, ఎస్టీ కోర్టులో తీర్పు వెలువడే అవకాశం ఉంది.

## మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు -విస్తృత ఏర్పాట్లు

మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగన్నాయి.మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.ఈపరీక్షల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు.ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు,విద్యుత్,బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతలు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు,నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.

విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మరియు ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు.పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు.

వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులేవీ అనుతించ కూడదని స్పష్టం చేశారు.తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలను సిసిటివి కవరేజ్ తో అనుసంధానించి చీఫ్ సూపరింటిండెంట్ ఆ సిసి కమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్సకై 108 అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు.ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరింటిండెంట్,డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు.

ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్ గా జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,సిపిలు,డిఇఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనసేనానితో ముచ్చటించిన మోదీ

నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కల్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కల్యాణ్ అలా ఏమి లేదంటూ సమాధానమిచ్చారట. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కల్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కల్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు.

ప్రత్యేకంగా పవన్

వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కల్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కల్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కల్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ఢిల్లీ సీఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పవన్ అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ప్రధాని మోదీ పవన్ కల్యాణ్ చేతుల్లో చేతులు కలిపి ప్రత్యేకంగా ముచ్చటించడం జాతీయ మీడియాలో ప్రాధాన్యత సంతరించుకుంది.

## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి.

ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు.

## రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదు-

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు ఈఆర్సీ ఛైర్మన్ రాంసింగ్ ఠాగూర్ శుభవార్త చెప్పారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌లను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ విడుదల చేశారు. ఏ విభాగంలోనూ విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని ప్రకటించారు. ఏపీ విద్యుత్ ఛార్జీల టారిఫ్‌ను తిరుపతిలో ఆయన విడుదల చేశారు. మార్చి 31లోపు టారిఫ్‌ను విడుదల చేయాల్సి ఉన్నా ఫిబ్రవరిలోనే విడుదల చేస్తున్నట్లు వివరించారు. మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి రూ.44,323 కోట్లుగా అంచనా వేసినట్లు తెలిపారు. మూడు డిస్కమ్‌ల పరిధిలో వ్యయ అంచనా రూ.57,544 కోట్లు అని ఈఆర్సీ ఛైర్మన్ వెల్లడించారు. రాబడి, వ్యయాల మధ్య అంతరం రూ.12,632 కోట్లుగా ఉందన్న ఛైర్మన్, ఆ అంతరాన్ని భరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి నియోజకవర్గం లోని జర్నలిస్టుల సమస్య లను పరిష్కరిస్తానని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపంలో అనకాపల్లి జర్నలిస్టులతో ఇష్ట గోష్టి చర్చ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ చర్చా కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు తెలిపిన ప్రధాన సమస్యలపై కొణతాల రామకృష్ణ స్పందించారు. జర్నలిస్టులకు ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీపై అనకాపల్లి జిల్లా డీఈవో అప్పారావు నాయుడుతో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సూచించారు. త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించి హెల్త్ కార్డుల విషయంలో కూడా ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ కి పలు సమస్యలను జర్నలిస్టులు విన్నవించుకున్నారు. ఆ సమస్య పై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పరిష్కరిస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పెంటకోట సీతారాం, ఆడారి దేవకి, ఆళ్ల వెంకట అప్పారావు, కందికొండ బానోజీరావు, అజయ్, మల్ల భాస్కరరావు,మళ్ల అంజిబాబు కోయిలాడ చంద్రశేఖర్, మల్ల భాస్కరరావు, భీమర శెట్టి నూకేశ్వరరావు, భయ్యా కొండలరావు, మద్దాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయరామరాజు పేటలో మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న విశాఖ నగరం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు

అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి పట్టణంలో విజయరామరాజు పేట మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కార్పొరేటర్ మంధపాటి సునీత జానకిరామరాజు, అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మందపాటి జానకిరామరాజు లు







విజయ రామరాజు పేట లో ప్రఖ్యాతిగాంచిన మరిడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో మేయర్ హరి వెంకట కుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయాన్ని జీవీఎంసీ మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి, స్థానిక 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు దంపతులు, 83 మూడవ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ దంపతులు సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ, ఆలయ కమిటీలు ప్రతినిధులు వీరికి స్వాగతం పలికి అమ్మవారితీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈమె వెంట పలువురు స్థానిక నాయకులు, కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారులి

# క్యాన్సర్ రోగికి ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం-అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్



అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

చోడవరం నియోజకవర్గం,బుచ్చయ్య పేటకు చెందిన శ్రీమతి సయ్యపురెడ్డి సావిత్రి క్యాన్సర్ వ్యాధికి గురై ఆర్థిక సహాయం కొరకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ను అభ్యర్థించగా, ఆమె వైద్య ఖర్చుల కోసం సహాయం అందించ వలసిందిగా ప్రధాన మంత్రికి ఎంపీ లేఖ వ్రాసి, ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. పి.ఎం.ఆర్.ఎఫ్. నుంచి మంజూరు చేసిన మూడు లక్షల రూపాయల నగదును శ్రీమతి సావిత్రి చికిత్స చేయించు కుంటున్న విశాఖపట్టణంలోని ఆసుపత్రికి ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినట్లు ప్రధాన మంత్రి కార్యాలయ అధికారులు ఎంపీ శ్రీ రమేష్ కు లేఖ ద్వారా తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం పిఎం సహాయ నిధి నుంచి సహకారం అందించిన ఎంపీ డా. సి.ఎం. రమేష్ కు సావిత్రి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు

# విజయరామరాజు పేటలో ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండగ

## అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర






అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి పట్టణం విజయరామరాజు పేటలో ఎంతో ప్రత్యేక గాంచిన శ్రీశ్రీశ్రీ మరిడి తల్లి అమ్మవారు పండగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీ మరిడితల్లి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని పండగను గ్రామ కమిటీ వారు అధికారులు స్థానిక ప్రజలు అందరూ సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయాలని తెలియజేశారు. అనంతరం భక్తులకు ప్రసదం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రతినిధుల ఆళ్ల సత్యనారాయణ, పలక రాము, ఆడారి కుమార్ స్వామి, పలక సత్యనారాయణ, బొబ్బిలి అప్పారావు, పిట్టల బుడ్డీస్ పోలారపు త్రినాధ్, దాడి జగన్, బొబ్బిలి సురేష్, కోయిలడ గణేష్,ఆకుల నానాజీ, వేగి కృష్ణ, కర్రీ నాయుడు,ఎస్. భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు



# ఉత్తరాంధ్ర పబ్లిక్‌రూల్ న్యూస్

# శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మాడుగుల మండలంలోని ఎం కోడూరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం కీర్తిశేషులు చింత నారాయణమూర్తి నారాయణమ్మ కుమారులు కుమారులు చింతా వెంకట నరసయ్య చింత వెంకట లక్ష్మీనారాయణ చింత సత్యనారాయణ చింత సోమకేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివాలయమునకు అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ చింతా వెంకటనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి పడాల అప్పలనర్సియ, రాపర్తి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాలో పుణ్యస్నానం చేసిన అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ దంపతులు







అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ వారి సోదరుడు యువ నాయకులు మలసాల కుమార్ రాజా దంపతులు గురువారం సాయంత్రం ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహాకుంభ మేళాకు హాజరయ్యారు.అనంతరం త్యాగరాజులోని పుణ్యస్నానాలు ఆచరించారు.

# విశాఖ నగరం మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని ఘనంగా సత్కరించిన పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మందపాటి జానకిరామరాజు

అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి పట్టణంలో మందపాటి నివాసానికి మేయర్.అనకాపల్లి పర్యటనకు విచ్చేసిన జీవీఎంసీ మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి విజయరామరాజు పేట మరిడిమాంబ అమ్మవారి



దర్శనానంతరం నరసింగరావు పేటలో ఉన్న పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 82 వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి మందపాటి సునీత దంపతుల నివాసానికి గురువారం విచ్చేశారు. ఈమెకు మర్యాదపూర్వకంగా మందపాటి దంపతులు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ పాల్గొన్నారు




## విశాఖ ఎయిర్పోర్ట్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంటరీ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ



విశాఖపట్టణం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఈరోజు విశాఖ ఎయిర్పోర్ట్లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్,అనకాపల్లి పార్లమెంటరీ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ లు మర్యాద పూర్వకంగా కలిసారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ు% అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి జిల్లాలోని పార్టీ బలోపేతంపై చర్చించారు.

## అనకాపల్లి నూకాంబిక ఆలయా అభివృద్ధికి 5 కోట్లు రూపాయలు విడుదల

అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



:2015లో టిడిపి ప్రభుత్వం హయాంలో నాటి, నేటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి నూకంబిక అమ్మవారి టెంపుల్ కు విచ్చేసి అమ్మవారిని దర్శించి ఆలయ అభివృద్ధి నిమిత్తం ఐదు కోట్ల నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంజూరు చేసి ఉన్నారు. అప్పటి శాసనసభ్యులుపీలా గోవింద సత్యనారాయణ చొరవతో టీటీడీ మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలను, కొన్ని దుష్ట శక్తులు కోర్టు ద్వారా అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నాలను ఎట్టకేలకు జయించి, మన ప్రియతమ నాయకులు, మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గారి ప్రత్యేక చొరవతో పదేళ్ల తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఈరోజు అమ్మవారి ఆలయానికి వడ్డీతో సహా తిరిగి మంజూరు చేయబడ్డాయి.

## ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి మిత్రులకు విన్నపం 22 న అనకాపల్లి లో జర్నలిస్ట్ ల నిరసన కార్యక్రమం

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

లీడర్ అదినేత వి.వి రమణమూర్తి కి విశాఖ ఆర్డీవో ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో అనకాపల్లిలో ఈనెల 22 ( శుక్రవారం) ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు అనకాపల్లి జిల్లా కమిటీ తెలియజేశారు. అందువల్ల ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

## హైవే పెట్రోలింగ్ పోలీసులకు అత్యవసర సేవలపై ప్రత్యేక శిక్షణ: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

విశాఖపట్నం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అర్మ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కైలాసగిరి,ఆర్మ్ రిజర్వ్ సమావేశ మందిరంలో ఈరోజు అనకాపల్లి జిల్లా నేషనల్ హైవే మొబైల్స్ లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ శిక్షణలో, నేషనల్ హైవే లో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు, బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన ప్రథమ చికిత్స, సిపీఆర్ (%జూ=%) చేయడం, అత్యవసర పరిస్థితుల్లో దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి బాధితులను వేగంగా తరలించడం వంటి ప్రాముఖ్యతగల అంశాలపై దృష్టి సారించారు.

ఈ శిక్షణను అనకాపల్లి జిల్లా పోలీస్ యూనిట్‌కు చెందిన డాక్టర్ తబస్సుం అరా నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో 9 హైవే మొబైల్స్ పెట్రోలింగ్ వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి రెండు రోజుల పాటు ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు.

ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో మరింత సమర్థంగా స్పందించి, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు వీలు కలుగుతుందని




జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు గారి తో పాటు పోలీస్ యూనిట్ డాక్టర్ తబస్సుం అరా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మన్మధరావు, రామకృష్ణారావు, సంజీవరావు మరియు ఆర్ఎస్ఐ ఆదినారాయణ, ఆసుపత్రి సిబ్బంది, హైవే మొబైల్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్గానిక్ జిల్లాగా అల్లూరి

### సేంద్రీయ విధానంలో పంటల సాగుకు ప్రోత్సాహం

### వచ్చే ఖరీఫ్ నుంచే అమలు

### అధికారులకు కలెక్టర్ దినేశకుమార్ ఆదేశం

పాడేరు, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



జిల్లాలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహించి 'ఆర్గానిక్ జిల్లా'గా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కాఫీ హౌస్‌లో వ్యవసాయ, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయ శాఖల అధికారులతో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ ప్రణాళికపై గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి సంపూర్ణమైన ఆర్గానిక్ వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు 2025-26 ఖరీఫ్ నుంచే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించే ప్రతి రైతుకీ 'ఆర్గానిక్ సర్టిఫికెట్' వచ్చేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో సేంద్రీయ వ్యవసాయాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. మూడు, నాలుగేళ్లలో సేంద్రీయ వ్యవసాయ జిల్లాగా అభివృద్ధి చేయాలన్నారు. అల్లూరి జిల్లాకు సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలో రైతులు సేంద్రీయ వ్యవసాయాన్ని చక్కగా అమలు చేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ఇక్కడ కూడా అమలు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గిరిజన రైతులు లక్షా 25 వేల ఎకరాల్లో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. పంట సాగులో రసాయన ఎరువులు వినియోగిస్తున్న రైతులు ఎంత మంది ఉన్నారన్నదానిపై సమగ్ర సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. మండల వ్యవసాయాధికారి నేతృత్వంలో గ్రామ సర్వేయరు, వీఆర్వో, గ్రామ వ్యవసాయ సహాయకులు, వెలుగు సిబ్బంది బృందంగా ఏర్పడి సర్వే చేయాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం ఐటీడీఏల పీవోలు అభిషేక్‌గౌడ, సింహాచలం, దంతెవాడ కలెక్టరేట్ నుంచి సేంద్రీయ వ్యవసాయ నిపుణుడు ఆకాష్‌బద్వే, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నంద్, జిల్లా ఉద్యానవనాధికారి ఏ.రమేశ్‌కుమార్‌రావు, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎల్.భాస్కరరావు, ఇతర పాల్గొన్నారు.

## 7న కాంట్రాక్టు కార్మికుల సమ్మె

## స్టీల్‌ప్లాంటు యాజమాన్యానికి నోటీస్

ఉక్కుటౌన్‌షిప్, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 7న సమ్మె చేపట్టేందుకు స్టీల్ ప్లాంటు కాంట్రాక్టు కార్మికులు సిద్ధమయ్యారు. ఈ మేరకు గురువారం అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు ర్యాలీగా వెళ్లి యాజమాన్యానికి సమ్మె నోటీస్ అందజేశారు. ప్లాంటులో ఏ ఒక్క కాంట్రాక్టు కార్మికుడిని తొలగించరాదని, టెండర్‌లు ముగిసిన కాంట్రాక్టర్‌ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి కల్పించాలని, పాత పద్ధతిలోనే గేటుపాస్‌లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులో సమస్యలు లేకుండా చూడాలనే డిమాండ్‌లతో సమ్మె చేపట్టనున్నట్టు నోటీస్‌లో పేర్కొన్నారు. ర్యాలీలో అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు మంత్రి రవి, జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ, కృష్ణా, అప్పారావు, తదితరులు ఉన్నారు

# ఆలయ కమిటీ సభ్యుల నుంచి నాకు ప్రాణహాని ఉంది..

**ఆలయ అర్చకులు లోకనాథ్ దీక్షిత్..**

**ఈ విషయమై సీఎం చంద్రబాబు నాయుడుకి కూడా విన్నవించా...**

**న్యాయం చేయాలని విన్నపం..**




మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆలయ కమిటీ సభ్యుల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆలయ అర్చకులు లోక్ నాథ్ దీక్షిత్ ఆవేదన వ్యక్తం చేశారు. రామసముద్రం మండలం బల్లసముద్రం గ్రామంలో వెలసిన శ్రీ వాలీశ్వర స్వామి ఆలయంకు వంశపార్యపరంగా ప్రధాన అర్చకుడుగా ఉన్న లోక్ నాథ్ దీక్షత్ గురువారం మదనపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ నాథ్ దీక్షిత్ మాట్లాడుతూ గ్రామానికి 6 కిలోమీటర్ల దూరంలో కనీసం రోడ్డు మార్గం కూడా లేని అటవీ ప్రాంతంలో కొండపైన ఈ ఆలయం ఉందన్నారు. శ్రీ వాలేశ్వర స్వామి ఆలయంకు వంశపార్యపరంగా తమ కుటుంబ సభ్యులే ప్రధాన అర్చకులుగా ఉన్నామన్నారు. ఆలయంలో పూజా కైంకర్యం నిర్వహించుటకు 124 ఎకరాల ఇనాము భూములు ఉన్నాయన్నారు. ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న ఈ ఆలయానికి ఇటీవలే ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే నిబంధనల మేరకు ఐదు లక్షల లోపు ఆదాయమున్న దేవస్థానానికి కమిటీ వేయకూడదన్నారు. త్వరలో మహాశివరాత్రి పండగ ఉండటంతో ఆలయానికి వచ్చే భక్తుల కోసం క్యూ లైన్లు ఏర్పాటు, షామియానాలు, ఇతర సౌకర్యాలను సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాహసిల్దార్ నిర్మలాదేవి ప్రధాన అర్చకుడైన తనకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ క్యూ లైన్లు ఏర్పాటు చేస్తుండగా ఆలయ కమిటీ సభ్యులు నందకుమార్, మల్లికార్జునలు తనపై దౌర్జన్యం చేస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందన్నారు. వారి దాడిలో గాయపడిన నేను గ్రామస్తుల సహాయంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు తీసుకోవడం జరిగిందన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలను జరగనీయకుండా చేసి భక్తుల మనోభావాలు దెబ్బతిసేలా ప్రవర్తించవద్దని పలుమార్లు వేడుకున్న వారు వినకుండా తనపై దాడి చేయడంజరిగిందన్నారు. ఈ విషయమై తాను ఈనెల 14వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి స్వయంగా విన్నవించడం జరిగిందన్నారు. తన విన్నపం విన్న ముఖ్యమంత్రి త్వరలో జిల్లా ఎస్పీ ద్వారా మీకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆలయ కమిటీ సభ్యులను కూడా ఒకే కుటుంబానికి చెందిన వారిని తీసుకోవడం పై కూడా ఫిర్యాదు చేశామన్నారు. నందకుమార్, శ్రీరాములు, మల్లికార్జున, గంగన్న, రామకృష్ణ, చిన్నరాయప్ప వీరందరూ ఒకే కుటుంబం నకు చెందిన వారినే కమిటీలో సభ్యులుగా నియమించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వీరందరి నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. ఈవిషయంపై హైకోర్టులో కూడా కేసు వేశామని అది ఇంకా తుది దశకు రాకుండానే తమపై ఆలయ కమిటీ సభ్యులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హిందూ సంఘాలు, అర్చక బ్రాహ్మణ సంఘాలు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలయానికి వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా దైవ కార్యం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పూర్వ విద్యార్థి సురేష్ యాదవ్ పాఠశాల మరమత్తులకు 10.000 రూపాయలు ఆర్థిక సహాయం



బి.కొత్తకోట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

బి.కొత్తకోటలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆ కళాశాల పూర్వ విద్యార్థి సురేష్ యాదవ్ హాజరు అయ్యారు, ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి సురేష్ యాదవ్ తన వంతు సహాయం గా కళాశాలకు 10.000 రూపాయలను కళాశాల బిల్డింగ్ పెయింటింగ్ మరమత్తులకు విరాళంగా ప్రిన్సిపాల్ కు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం శుభాకాంక్షలు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొదటి నుంచి క్రమ శిక్షణ విద్యతోపాటు మంచి వ్యక్తిత్వం ప్రతి ఒక్కరి విద్యార్థిలో కలిగి ఉండాలని సురేష్ యాదవ్ వివరించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థి సురేష్ యాదవ్ ను దుశ్యాలువులతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా గతంలో చదివిన రోజుల్లో తన గురువు లెక్చరర్ నాగరత్న నాణ్యత మైన విద్యా బోధనతో ఈరోజు ఉన్నత స్థానాన్ని సాధించానని తనపై ప్రస్తుతం ఉన్న తన గురువు లెక్చరర్ నాగరత్న తోపాటు ఉపాధ్యాయుల వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని పూర్వ విద్యార్థి సురేష్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులపై మాజీ సీఎం జగన్ రెడ్డి చేస్తున్నది నాటకమే.

**ఆయన డ్రామాలను ప్రజలు నమ్మరు..**

**టిడిపి నేత ఆర్.జె.వెంకటేష్ విమర్శలు..**



మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మిర్చి రైతులపై చేస్తున్న డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,కూటమి పాలనలో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి పథంలో పయనిస్తోందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ఉనికి కోసం మాజీ సీఎం జగన్ కొత్త నాటకాలకు తెరతీస్తున్నారని తెలిపారు.గతంలో అక్రమాలకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేస్తే,ఆయనను పరామర్శించడానికి జైలుకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కొంతమంది వైసిపి నాయకులను అక్కడ ఏర్పాటు చేసి సీఎం,సీఎం అని నినాదాలు చేయడం హాస్యస్పదమన్నారు.అక్కడ ఒక అమ్మాయి ఏడుస్తూ తనకు అమ్మఒడి రాలేదు మామ అని జగన్మోహన్ రెడ్డితో అన్నట్లు నాటకాన్ని రక్తి కట్టించారన్నారు.వాస్తవానికి ఆ అమ్మాయి తల్లిదండ్రులకు ఒక పెట్రోల్ బంకు ఉందని,ఆ అమ్మాయి చదివే పాఠశాల ఫీజు రూ. 1.50 లక్షలని ప్రజలకు తెలుసుకోవడంతో ఆ పార్టీ నాయకులు నాలుక కరుచుకున్నారని ఎద్దేవా చేశారు.అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులతో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్లలో ఏరోజు మిర్చి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇప్పుడు రైతుల మీద కపటప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు.వాస్తవానికి మిర్చి ధరలు అంతర్జాతీయ వ్యాప్తంగా పడిపోయాయని,దీనిపై అక్కడ ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసి విర్చి రైతులను ఆదుకోవాలని కోరారనే విషయాన్ని గుర్తుచేశారు.ఎన్నికల్లో చిత్తుగా ఓడినా మాజీ సీఎం జగన్ కు బుద్ధి రాలేదని,ఇప్పటికైనా తన తీరు మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

# పేకాట స్థావరం పై దాడి ఏడు మందిని అరెస్ట్ చేసిన ఎస్సై జి. రవికుమార్

రామసముద్రం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మానేవారి పల్లె పంచాయతీ నాగన్న పల్లె గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై జి.రవికుమార్ పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేసి ఏడు మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకొన్నట్లు ఎస్సై తెలిపారు. వారినుంచి 4010/రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.ఎవ్వరైనా పేకాట ఆడుతున్నారని సమాచారం అందిస్తే వారి పేరును గోప్యంగా ఉంచుతామన్నారు.

# చత్రపతి శివాజీ కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోకవరం టీమ్...

## విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేసిన కంబాల శ్రీనివాసరావు





గోకవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ ఫాలోవర్స్ పర్యవేక్షణలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభించిన, కబడ్డీ టోర్నమెంట్ బుధవారం రాత్రి ముగిసింది. ఫైనల్ పోటీలు పోటా పోటీగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి, క్రీడాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఈ పోటీలను వీక్షించారు. తొలిత చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం, స్వాతంత్ర్య పోరాటంలో చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని సూచించారు. ఫైనల్ పోటీల్లో చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్, గంగంపాలెం టీమ్లు పోటీ పడగా, చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్ విజేతగా నిలిచింది. పోటీల్లో క్రీడాకారుల స్ఫూర్తిని మెచ్చి మొదటిలో విజేతలకు కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన, నగదు బహుమతి కన్న ఎక్కువ నగదును ప్రకటించారు. విన్నర్స్ కన్న ఫైనల్ వరకు పోరాడి ఓడినా టీమ్లకే ఎక్కువ ప్రైజ్ మనీని అందజేశారు. మొతటి విజేత గోకవరం టీమ్ కి 25,000 వేలు, రెండోవ విజేత గంగంపాలెం టీమ్ కి 32,333, మూడో విజేత ఫజిల్లాబాదు టీమ్ కి 26,333 నాలుగోవ విజేత బావోజీపేట టీమ్ కి 20,333 రూపాయలు నగదు బహుమతితో పాటు ట్రోపీలను కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే బెస్ట్ రైడర్ సాయి కుమార్ (గోకవరం), రెండు వేలు, బెస్ట్ డిఫెండర్ నాని (గంగంపాలెం) రెండు వేలు, బెస్ట్ ఆల్ రౌండర్ బాలు (ఫజీల్లాబాద్ )రెండు వేలు, అలాగే క్వాటర్ ఫైనల్స్ లో రన్నింగ్ టీమ్స్ కామరాజుపేట, శ్రీరంగపట్నం, గాదెలపాలెం, తుంగపాడు టీమ్లకు ఒక్కొక్కరికి 6,250 చొప్పున 25,000 వేలు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, సతీష్, నరేష్, గణేష్, బీజేపీ దళిత యువత, తదితరులు పాల్గొన్నారు..

# ప్రముఖ డాక్టర్ ఆనందబాబు తనయుడు..

## డాక్టర్ మోనిష్ వివాహ కార్యక్రమానికి హాజరైన...

**మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త..**

**నిసార్ అహ్మద్, మాజీ చైర్ పర్సన్ షమీం అస్లాం**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





మదనపల్లి పట్టణం రామ తులసమ్మ కళ్యాణ మండపం నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆనంద్ బాబు తనయుడు డాక్టర్ మోనిష్ వివాహ శుభ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పాల్గొన్నారు. ఈయనతోపాటు మాజీ ఏపీఎండిసి చైర్మన్, అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు షమీం అస్లాం,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు మునిశేఖర్,ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్, మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. నూతన వధూవరులను వీరు ఆశీర్వదించారు. తన కుమారుడు వివాహానికి హాజరైనందుకు డాక్టర్ ఆనంద్ బాబు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

పామర్రు: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తో కలిసి పామర్రు తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు ఆన్లైన్ లోను నమోదవుతుంటాయని, అధికారులు ఎప్పటికప్పుడు వాటిని కూడా పరిష్కరించాలన్నారు. నమోదైన అర్జీలకు అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను




తెలుసుకోవాలన్నారు. పరిష్కారం కాని వాటికి తగిన కారణాలను తెలపాలన్నారు. ప్రతి అర్జీకి నిర్దిష్ట కాలపరిమితి ఉంటుందని, పరిమితి లోపు పరిష్కరించి అర్జీదారుల్లో నమ్మకం కలిగించాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో పామర్రు తహసిల్దార్ గూడపాటి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు






నరసరావుపేట( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జిల్లాలోని సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మండల అధికారులు, మునిసిపల్ కమీష నర్లను ఆదేశించారు. సోమవారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల ప్రత్యేక అధికారులతో కలసి మండలదాదికారులు, మునిసిపల్ కమీషనర్ లతో వివిధ అంశములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివధ రాకల సర్వేల నిర్వహణ , లక్ష్యాల పూర్తీ విషయములో వెంకంజలో ఉన్న మండలాలు వారి వారి మండలాలలో సర్వేప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిదముగా హౌసింగ్ సంబంధించి మండల పరిషత్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చెత్త నుండి సంపద తయారి కేంద్రాలు సుమారుగా 426 ఉన్నాయని వాటిలో 157 పాక్షికంగా, 256 పూర్తి స్తాయిలో పనిచేస్తున్నాయని, 19 అసలు ప్రారంబం కాలేదేని, పాక్షికంగా పని చేస్తున్న కేంద్రాలు ఫిబ్రవరి-15 నాటికి పూర్తీ స్థాయిలో పనిచేసే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఇంకా ప్రారంబం కాని కేంద్రాల విషయములో వివరాలు సేకరించి పనులు ప్రారంబం అయ్యేలా చూడాలన్నారు. ఈ నెల 21 నుండి 25 మరియు 27 నుండి 31 వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు అంగన్ వాడి సెంటర్లలో నిర్వహించి 0 నుండి 6 సంవత్సరముల వయసు పిల్లలకు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల్ 5 రోజుల పాటు ఈ ప్రక్రియ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గృహ నిర్మాణం, యం.జి.యన్.ఆర్.జి.యస్, ఈ.కే.వై.సి, యం.యస్.యం.ఈ సర్వీస్ కనెక్షన్ ప్రక్రియ పై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు సలహాలు అందచేసి పనులు సకాలములో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధముగా ప్రజా పిర్యాదులు పరిష్కారం పై పలు ఆదేశాలు జారి చేసి ఎప్పటికప్పుడు పిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూదాలాన్నారు. ఈ క్కార్యక్రములో మండల ప్రత్యేక అధికారులు బాలూ నాయాక్, భాస్కర రెడ్డి, మురళి,కుముదిని,సంజీవరావు,ఆంజనేయులు,భాను కీర్తి, సుబ్బారాయుడు,సిద్దలింగ మూర్తి, తమ్మాజీరావు,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు ఉన్నది ప్రాణరక్షణ కోసమే : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**ట్రాఫిక్ రూల్స్ ని నిర్లక్ష్యం చేయడం, కోరి ప్రాణాల మీదకు తెచ్చుకోవడమేననే వాస్తవాన్ని యువత గ్రహించాలి-పుల్లారావు.**

**- స్వీయనియంత్రణ లేకుండా వాహనాలు నడపటం ఎవరికీ, ఎప్పటికీ మంచిది కాదు - పుల్లారావు.**

చిలకలూరిపేట( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రోడ్డు భద్రతా నియమాలు ఉన్నది మన ప్రాణ రక్షణ కోసమేననే వాస్తవాన్ని వాహనదారులు తెలుసుకోవాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన పట్టణంలోని ఎన్ ఆర్ టి సెంటర్లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను విధిగా పాటించాలని, ముఖ్యంగా యువత ట్రాఫిక్ రూల్స్ ను నిర్లక్ష్యం చేయడం ఎంత మాత్రం మంచిది కాదని చెప్పారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు విస్మరించడం అంటే, కోరి ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే అవుతుందని మాజీమంత్రి స్పష్టంచేశారు. రోడ్డు పైకి వచ్చి, క్షేమంగా ఇంటికి వెళ్లేవరకు ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల గురించి ఆలోచించాలని ఆయన హితవు పలికారు. నిత్యం జరిగే ఎన్నో రోడ్డు ప్రమాదాలు చూస్తూకూడా, స్వీయనియంత్రణ లేకుండా వాహనాలు నడపటం ఎప్పటికీ, ఎవ్వరికీ మంచిది కాదన్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం ముమ్మాటికీ క్షమించరాని నేరమని ప్రత్తిపాటి చెప్పారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మన జీవితంలో సక్రమంగా నెరవేర్చాల్సిన భాధ్యతలేనన్న విషయం మరువకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తోందని, ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశించిందని మాజీమంత్రి తెలిపారు. వాహనదారుల భద్రత, క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే, గత ప్రభుత్వం గాలికి వదిలేసిన రోడ్ల నిర్మాణం, మరమ్మతులను చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టిందని మాజీమంత్రి తెలియచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా, భద్రతా నిబంధనలు ప్రజలకు తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించిన ఆటో, జీప్ డ్రైవర్లను పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేఎల్.రావు, సిబ్బంది, మరియు పార్టీ నాయకులు నెల్లూరి సదా శివరావు, పఠాన్ సమాద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, యస్. యస్.సుభాని, మద్దూమలా రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 25మంది ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు

అమరావతి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఏపీ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీ ప్రక్రియ చేపట్టింది. 25 మంది ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు చేస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. సీఆర్‌డీఏ కమిషనర్‌గా కన్నబాబు, సీఎం ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్




నియమితులయ్యారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయి ప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అజయ్ జైన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బి. రాజశేఖర్, జీవీఎంసీ కమిషనర్‌గా సంపత్ కుమార్ నియమితులయ్యారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు,

## ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 77 ఫిర్యాదులు.

నరసరావుపేట( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐపీఎస్. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 77 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ ఎస్పీ గారు సూచించారు.వెల్దుర్తి మండలం రాంపురం తండా గ్రామానికి చెందిన ఆంగోతు హునికి బాయి కుమారునికి భూక్య చిన్న నాయక్ అను అతను ఉద్యోగం ఇప్పిస్తానని 20 లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే లారీ తో తొక్కించి చంపుతాను అని బెదిరిస్తున్నందుకు గాను భూక్య చిన్న నాయక్ మీద చట్టపరంగా చర్యలు తీసుకోవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన నార్ల ఆదిలక్ష్మి కు ఇద్దరు మగ సంతానం. ఇద్దరి కుమారులకు వివాహం అనంతరం సుమారు 15 సంవత్సరాల వేరువేరుగా ఉంటున్నట్లు అయితే పోటు రామ్మూర్తి అను అతని వద్ద తన చిన్న కుమారుడు అయిన నార్ల లక్ష్మణరావు అప్పు తీసుకున్నాడని ఆ అప్పును ఫిర్యాది అయిన నార్ల ఆదిలక్ష్మి చెల్లించాలని ఒత్తిడి చేస్తూ ఇంట్లో సామాను రోడ్డుపై పడవేసి ఇంటికి తాళాలు వేసినట్లు, ఫిర్యాదు కు ఉన్న అర ఎకరం పొలం కౌలుకు ఇవ్వగా కౌలుదారుని తో గొడవ పడి పొలము సాగు చేయనీకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను ఫిర్యాదు తనకు తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది.నరసరావుపేట రెడ్డి నగర్ కు చెందిన సిరిపల్లి అశోక్ అను అతను టెలిగ్రామ్ ద్వారా వచ్చిన లింక్ లో %జూ×చీణజుశ% ఇన్వెస్ట్మెంట్ 13 లక్షలు %×అజవర్% చేసి మోసపోయినట్లు, యూనియన్ బ్యాంకు చెక్కు ద్వారా వారి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసి మోసపోయినట్లు గ్రహించి





సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట టౌన్ లోని సత్తెనపల్లి రోడ్ లో గల కృష్ణ టవర్స్ నందు ప్లాట్ నెంబర్ 501 యజమాని అయిన షేక్ బషీరూన్ భర్త మహబూబ్ షరీఫ్ అను వారి ప్లాట్ ను సుమారు నాలుగు సంవత్సరముల క్రితం నాగలక్ష్మి ఆమెకు అద్దెకు ఇవ్వగా మూడు సంవత్సరముల నుండి సక్రమంగా చెల్లిస్తూ,సుమారు సంవత్సరం నుండి అద్దె సరిగా చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నట్లు దానికి గాను ఫిర్యాదు అద్దె కు ఉంటున్న నాగలక్ష్మి ను ఖాళీ చేయమనగా నేను ఖాళీ చేయను, అద్దె ఇవ్వను, నీ మీద కేసు పెడతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నందుకుగాను సదరు నాగలక్ష్మి పై చట్టపరమైన చర్యలు తీసుకొన వలసిందిగా ఫిర్యాది శ్రీ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. బొల్లాపల్లి మండలం మన్నేపల్లి తండా గ్రామం నకు చెందిన రమావత్ ధర్మి బాయి రేమిడిచర్ల లో ఉన్న తన బాబాయి అయిన బాల నాయక్ కు గల రెండు ఎకరాల పంట భూమిలో బాలా నాయక్ కు డబ్బులు అవసరం అయి 80 సెంట్ల పొలమును వినుకొండ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు ఫిర్యాది కి అగ్రిమెంట్ చేయగా సదరు పొలంలో పంట పండించుకోవడానికి నీటి సౌకర్యం కల్పించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, అయితే సదరు పొలమును ఫిర్యాది తిరిగి వాళ్ళ బాబాయి ని తీసుకొనవలసింది గా లేకపోతే డబ్బులు కానీ ఇప్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట పట్టణం పండరీపురానికి చెందిన పేర్ల హరి గోపాల్ రావు అను ఫిర్యాదు పారా వెంకట లక్ష్మయ్య వద్ద నుండి 4 1/2 సెంట్లు స్థలమును 10,85,000/- కొని మొత్తం డబ్బులు చెల్లించగా పారా వెంకట లక్ష్మయ్య విక్రయ స్వాధీనపు అగ్రిమెంట్ రాసి ఇవ్వగా, రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు చిలకలూరి పేట సబ్ రిజిస్టర్ లో చలానా కట్టి రిజిస్ట్రేషన్ కు రమ్మని పిలవగా కాలయాపన చేస్తూ ఫిర్యాదుకు తెలియకుండా వేరే వారికి మరల రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈ విషయము తెలిసి ఫిర్యాది పారా వెంకట లక్ష్మయ్య ను అడగగా ఇష్టం వచ్చినట్లు తిట్టి మీకు దిక్కున చోట చెప్పుకోండి అని బెదిరించినట్లు అంతట మోసపోయిన ఫిర్యాది తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడమైనది. చిలకలూరిపేట మండలం గంగన్న పాలెం గ్రామానికి చెందిన మిరియాల లక్ష్మి (ఫిర్యాదు) అను ఆమెను ఫిర్యాదు భర్త అయిన మిరియాల వెంకటేశ్వర్లు మరియు ఆమె మనవరాలు గౌతమి వారిని ఫిర్యాది కుమారుడు అయిన మిరియాల నవీన్ కొంతమంది కుర్రవాళ్ల ను తీసుకుని ఇంటి వద్దకు వచ్చి గొడవ చేస్తూ చంపుతాను అని ఇబ్బంది పెడుతున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేసి, వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారులు



పెద్దాపురం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
పెద్దాపురం పట్టణంలో స్థానిక జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ను జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు, వై. వినయ్మోహన్ గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం అమలుతీరు విధానాన్ని మరియు పాఠశాలలోని టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత పరిశీలించి, అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. అలాగే ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ ప్రబలుతున్న సమయంలో శాఖాపరమైన ఉత్తర్వులు వెలువడే వరకు గుడ్లు పంపిణీ నిలుపుదల చేయడమైనదని, గుడ్లను 30ని. లపాటు ఉడికించి, విద్యార్థులకు ఇవ్వవచ్చునని అవగాహన కల్పించారు. పిల్లలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు విధిగా సరఫరా చేస్తూ రక్తహీనత లేకుండా చూడాలని తెలిపారు. ఆడపిల్లలకు శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉండాలని, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విధులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా, శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె.చౌదరి, ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీదేవి, తదితరులు ఉన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలను కూడా పరిశీలించడం.

# కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయం కోరుతూ ప్రచారం

పెద్దాపురం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
పెద్దాపురం పట్టణంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్.విజయం ఆకాంక్షిస్తూ గురువారం కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యహణ కార్యదర్శి రాజా సూరిబాబురాజు, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ గోళ్ళ వెంకటరమణ చౌదరి, సాయికృష్ణల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలో గల పలు కళాశాలలలో ప్రచారం నిర్వహించి, కూటమి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూతిక రాజు, మహమ్మద్ ఆరిఫ్



ఆలీ, కొరిపూరి రాజు, జనసేన పట్టణాధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం.

కడియం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
చిన్న వయసులోనే ప్రాణాంతకర మైన వ్యాధితో బాధపడుతున్న మండపేటకు చెందిన నేలపు అమృత వర్షిణి కి కడియం మండలం కడియపులంక జనసేన నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఈ అమ్మాయిని "సికిల్ బీటా తలసేమియా" వ్యాధి వెంటాడుతుంది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి హైదరాబాదు అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ వారి వద్దకు పంపించారు. అయితే ఆ పాపకు 15 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత మాత్రమే ఆపరేషన్ చేయవలసి ఉంటుందని అక్కడ వైద్యులు సూచించారు. ప్రస్తుతం చెన్నై సిఎంసి



హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అమృత వర్షిణికి ప్రతి ఆరు నెలలకు సుమారు రూ.25 వేలు వైద్యానికి ఖర్చు అవుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, జనసేన నాయకులు గట్టి సుబ్బారావులు రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం ఆ పాపకు అందించారు. ఈ కార్యక్రమంలో మల్లు బాబి, బోడపాటి తాతారావులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఒకరోజు ఆదాయం రూ.1.89 లక్షలు

ఆత్రేయపురం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తు లు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.1,89,108 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. అనంతరం లక్షతులసి పూజను నిర్వహించారు. స్నపనమూర్తులకు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే బండారు పూజలు: గోవిందమాలధరించిన దీక్షాదారులు



బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కోనేటిరాయుని దర్శనంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూజల్లో పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారికి టీటీడీ నిధులు

## ఆలయానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు
## పదేళ్ల క్రితం రూ.5 కోట్ల టీటీడీ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు
## అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఉమ్మడి చిత్తూరుకు చెందిన కొంతమంది హైకోర్టులో 'పిల్'
## నూకాంబిక ఆలయానికి టీటీడీ నిధులు ఇవ్వొచ్చంటూ తాజాగా తీర్పు

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయానికి మహర్దశ పట్టనున్నది. తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) నిధులకు సంబంధించి నూకాంబిక ఆలయానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఆలయం అభివృద్ధికి టీటీడీ నుంచి ఐదు కోట్ల రూపాయలు త్వరలో విడుదల కానున్నాయి. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన వెలువడింది. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి. తెలుగుదేశం పార్టీ గతంలో అధికారంలో వున్నప్పుడు 2015వ సంవత్సరంలో అనకాపల్లి నాటి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని



పూజలు చేశారు. ఆలయం అభివృద్ధికి టీటీడీ నుంచి రూ.ఐదు కోట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చంద్రబాబునాయుడు.. టీటీడీ నిధుల నుంచి రూ. ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన కొంతమంది (వైసీపీ నేతలుగా ప్రచారం) టీటీడీ నిధులను అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయానికి మంజూరు చేయకూడదంటూ హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై టీటీడీ, దేవదాయ శాఖ అధికారులు అప్పట్లో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేశారు. పలు వాయిదాల అనంతరం టీటీడీ నిధులను నూకాంబిక అమ్మవారి ఆలయం అభివృద్ధికి కేటాయించవచ్చంటూ బుధవారం హైకోర్టు తీర్పు వెలువరించిందని ఆలయ ఇన్‌చార్జి ఈవో సుజాత తెలిపారు. ఈ మేరకు హైకోర్టు నుంచి ప్రొసీడింగ్స్ రావాల్సి ఉందని అన్నారు. నాడు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చొరవతో సీఎం చంద్రబాబు టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని హైకోర్టులో నూకాంబిక అమ్మవారి ఆలయానికి అనుకూలంగా తీర్పు వచ్చేలా కృషి చేశారు.

# డీసీహెచ్ఎస్‌గా డాక్టర్ లక్ష్మి బాధ్యతల స్వీకరణ

## డీసీహెచ్ఎస్ డాక్టర్ కె.లక్ష్మి

పాడేరు, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
జిల్లా ఆస్పత్రుల సేవల జిల్లా సమన్వయకర్త (డీసీహెచ్ఎస్)గా డాక్టర్ కె.లక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక డీసీహెచ్ఎస్ పోస్టు ఖాళీగా ఉండడంతో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఈఎన్‌టీ నిపుణుడైన డాక్టర్ కె.కృష్ణారావు కొన్నాళ్ల నుంచి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. అయితే ఏడాది క్రితమే ఆయన అనకాపల్లి ఏరియా ఆస్పత్రికి బదిలీ అయ్యారు. కానీ స్థానిక డీసీహెచ్ఎస్ పోస్టులో చేరేందుకు ఎవరూ రాకపోవడంతో ఆయనే ఈ బాధ్యతలను కూడా నిర్వర్తించారు. ఈ క్రమంలో రంపచోడవరం



ఏరియా ఆస్పత్రిలో గైనికాలజిస్టుగా పని చేస్తున్న డాక్టర్ కె.లక్ష్మిని ప్రభుత్వం డీసీహెచ్ఎస్‌గా నియమించింది. దీంతో ఆమె గురువారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్, ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

# రైతులు గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదు

## - గుంటూరు మిర్చి యార్డులో పరామర్శ పేరుతో జగన్ రైతులపై దండయాత్ర చేశాడు
## - జగన్ ఐదేళ్ల పాలనలో రైతు సంక్షేమానికి చేసింది శూన్యం
## - ఎమ్మెల్సీగా పేరాబత్తుల భారీ మెజారిటీతో గెలవబోతున్నారు
## - మంత్రి నిమ్మల రామానాయుడు

రాజమహేంద్రవరం, **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

రైతుల గురించి, వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి లేదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కూటమి నేతలతో గురువారం హెూటల్ లా హాస్పిన్ లో ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పంటలకు ఇన్సూరెన్స్ చేయించాలని తెలియని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. గుంటూరు మిర్చి యార్డులో పరామర్శ పేరుతో జగన్ రైతులపై దండయాత్ర చేశాడని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న ఐదేళ్ళు పరదాల చాటున దాకొన్న జగన్ పదవి కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి రావడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము పోటీ చేయడంలేదు కాబట్టి తమకు ఎన్నికల కోడ్ వర్తించదని చెబుతున్న జగన్ ముఖ్యమంత్రి ఎలా అయ్యాడో అర్థంకావడంలేదని ఆక్షేపించారు. సీఎంగా ఉన్న సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేక పోయాడని, చంద్రబాబు నాయుడు రూ. 20 వేలు ఇస్తే దానిని జగన్ రూ. 16 వేలకు తగ్గించాడని తెలిపారు. చంద్రబాబు గతంలో రైతులకు వ్యవసాయ పరికరాలు రూ. 50 శాతం సబ్సిడీపై ఇచ్చారని, జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం బరకం కొనడానికి కూడా రైతులకు సబ్సిడీ ఇవ్వలేదని గుర్తు చేశారు. రైతు సంక్షేమానికి జగన్ చేసింది శూన్యమని మంత్రి రామానాయుడు ఎండగట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందని విమర్శించారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా నశించాయని, కక్షలు, కార్పన్యాలు, కూల్చి వేతలు విధ్వంసాలతోనే పాలన సాగిందని గుర్తు చేశారు. అభివృద్ధి పూర్తిగా అడుగంటి పోయిందని, ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి, అధికారం లోకి వచ్చిన జగన్ అన్ని రంగాలను, అన్ని వర్గాల ప్రజలను అణగదొక్కాడని ధ్వజమెత్తారు. ఇప్పుడు సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం ముందు కెళుతోందని చెప్పారు. ఇచ్చిన హామీలు క్రమక్రమంగా అమలు జరుపుతూ, జగన్ చేసిన పాపాలు ప్రక్షాళన చేస్తూ కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని వివరించారు.



సామాజిక పింఛన్లు రూ. 3000 నుంచి 4000 కి పెంచి ఇస్తున్నామని, 20 లక్షల మంది కి ఉద్యోగాలు కల్పించే విషయమై వడి వడి అడుగులు పడుతున్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామికీకరణ విస్తృతం చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు శాయశక్తుల కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అతుకుల బొంతగా అద్వానస్థితికి చేరిన రాష్ట్ర రోడ్లను, ఇచ్చిన మాట ప్రకారం కూటం ప్రభుత్వం అనతి కాలంలోనే మరమ్మతులు చేసి చూపించిందని చెప్పారు.

గత ఐదేళ్లు ఉదయం సాక్షి పేపర్ కంటే ముందే పోలీసులు తమ ఇళ్లకు వచ్చి కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలన రాష్ట్రానికి శాపంగా మారిందని, శాఖలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగి వరకు విధులు ఎలా చేయాలో మర్చిపోయారని పేర్కొన్నారు. డెల్టాకు సంబంధించి గత ఐదేళ్లు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం రైతులకు సమృద్ధిగా నీరు అందిస్తోందని వివరించారు. రాష్ట్రానికి నిధుల కొరత ఉందని, అయినా దానిని అధిగమించి ముందుకు వెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, పోలవరాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఢిల్లీలో పాటిల్ తో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారని, కేంద్ర సహకారం కూడా తీసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని మంత్రి నిమ్మల ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఆయా నియోజకవర్గాల పరిశీలకులు, వివిధ నియోజకవర్గాల నుంచి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు





రంపచోడవరం**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఏటపాక మండలంలో ఎన్నికల పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ బూత్ ఇన్చార్జులు, మండల ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జిలు, పంచాయతీ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు మరియు ముఖ్య నాయకులతో జరుగుతున్న ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ దాడి రత్నాకర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉంచారని ఆ నమ్మకాన్ని మనమందరం నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఎన్నికలలో బూత్ ఇన్చార్జ్ నుండి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి ప్రతి ఓటర్ని కలిసి కూటమి అభ్యర్థికే ఓటు వేసే విధంగా చూడాలన్నారు. బయట ప్రాంతాల్లో స్థిరపడిన ఓటర్లను ఎన్నికల సమయానికి తీసుకొని వచ్చే విధంగా అందరికీ ఫోన్స్ లో టచ్ లో ఉండాలని అన్నారు. వారిని ఓటు వేసేందుకు ఎలాగైనా రప్పించవలసిన బాధ్యత మనదేనని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అన్యాయాలు అక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఓటర్లకు అవగాహన కలిగించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏ ఓటర్ ని ఎప్పుడు ఎప్పుడు కలిశారు అనే వివరాలను రికార్డు చేసుకోని వాటిని కార్యాలయానికి సమర్పిస్తే ఇంకా మనం ఎంతవరకు పని చేయాలో ఒక అవగాహనకు రావచ్చు అన్నారు. అనంతరం అసెంబ్లీ పరిశీలకులు చెల్లిబోయిన శ్రీనివాస్ మరియు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆయుర్వేదిక్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అధినేత మహమ్మద్ జమాల్ ఖాన్ తో కలిసి గ్రామంలోని ప్రతి ఓటర్ వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు , అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పాటి చలపతి రావు,బూత్ ఇన్చార్జి బాచినేని. శ్రీకాంత్,ఏటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మాచినేని రాజేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,జనసేన ప్రెసిడెంట్ మారాసు గంగాధర్, ఉప ఎంపీపీ డి మంగేశ్వరరావు, బి పుల్లయ్య, దానే రాజు, దుద్దుకూరు నవీన్, ఎన్ శ్రీనివాస్, ఎం సతీష్ కుమార్ నాయక్, ఆర్ మాధవరావు, బి రాంబాబు నాయక్, బి స్వామి నాయక్, ఎస్ రాజు, వై వెంకటేశ్వరరావు, ఎన్ మహేష్, ఎస్ సుకురాం, పసుపులేటి రాంబాబు, పి స్రవంతి, ఎం సుబ్రహ్మణ్యం, వార్డు మెంబరు ఏ వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ ఎస్ వెంకమ్మ, పి చిన్నారావు, జి రామారావు, వై లోకేష్, బి సక్రు, బి అశోక్, దాడి ప్రవీణ్, డి రాము, నలజల.మధుబాబు, కే వెంకటేష్, ఆర్ కుమార్ స్వామి, నలజాల. శ్రీకాంత్, జి అప్పలస్వామి, ఏ జ్యోతిర్మయి, ఆకుల శ్రీనివాస్, వి చందు, శ్రీదేవి, డి రాంబాబు, డి సతీష్, బాచినేని మల్లేశ్వరరావు, పి నవీన్, సిహెచ్ వెంకటరమేష్, బి ఆరుద్ర, టి రమేష్, ఎస్ సత్యనారాయణ, డి సత్యనారాయణ, పి వెంకటేశ్వర్లు, ఎన్ వెంకట్రావు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం



ఆలమూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

శుక్రవారం నాడు ఉదయం : 08:30 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ఆలమూరు విద్యుత్ సబ్ స్టేషన్ లొ మరమ్మతుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడును .దీని వలన ఎస్ ఆర్ పేట, సంధిపూడి, పినపల్ల, , పెదపాల్ల తాతపూడి,గ్రామాలకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె .రత్నాల రావు తెలియజేయుచున్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# శాశ్వత చందా అందించిన దంపతులకు సన్మానం.

కడియం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



కడియం మండలం మురమండ గ్రామంలో సూర్యాపేటలో వేంచేసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసంలో దేవాంగ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక అన్న సమారాధనకు హైదరాబాద్ నగరంలో స్థిరపడిన మురమండ గ్రామస్తులు నూలు నీలకంఠ వెంకట కృష్ణాంజనేయ ప్రభాకరరావు, శాంతారత్నం దంపతులు యాభై వేల రూపాయలు శాశ్వత చందాగా ఆలయ కమిటీకి అందజేశారు. గతంలో ఈ దంపతులు ఆలయ పునర్నిర్మాణం లో పదివేల రూపాయలు అందించారు. గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఐదుగురు దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్నారు. కృతజ్ఞతాపూర్వకంగా దేవాంగ సంఘ సభ్యులు అందరూ కలిసి గురువారం సాయంత్రం భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో సన్మానం నిర్వహించారు. దంపతులను పూలమాలతో శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలను పండ్లు స్వీట్లు సభ్యులు అందించారు, ముందుగా ఆలయ పురోహితులు మాడా వీరభద్రస్వామి పూజా కార్యక్రమం దంపతులతో నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈకార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ యర్రా బసవేశ్వర వరప్రసాద్, యర్రా సూర్యనారాయణ, చింతా రాజు, దొతంశెట్టి వెంకటేశ్వరరావు, బీరక వీర వెంకట సత్యనారాయణ, దొంతంశెట్టి మల్లన్న, యర్రా వీరభద్రుడు, ఆలయ కమిటీ సభ్యులు చేనేత కార్మికులు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటర్ స్లిప్పు పంపిణీ

## - తహశీల్దార్ వెంకటలక్ష్మి

పెద్దాపురం**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటర్ స్లిప్పు బిఎల్ఎల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని, తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం మండల, పట్టణ పరిధిలోని 3821 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు కలరని పెద్దాపురం మహారాణి కళాశాలలో 4, లూథరన్ హైస్కూల్ నందు 2 ఎమ్మెల్సీ పోలింగ్ బూత్లు ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.

# డిఎస్ పి ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష



పెద్దాపురం,**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

కాకినాడ జిల్లా ఎస్పి జి. బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి డి. శ్రీహరిరాజు ఆధ్వర్యంలో గురువారం డిఎస్పి కార్యాలయం నందు డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులకు నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి డి.శ్రీహరిరాజు పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ల పరిధిలోని సిఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.